జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
ఆదివారం, డిసెంబర్ 21, 2025 పేజీలు: 6








## కృష్ణవేణి ప్రైవేట్ స్కూల్‌లో మౌలిక

# వసతులు ఎక్కడ?

- ప్రవేట్ స్కూల్లో సంఖ్య 750 విద్యార్థులు చదువుతున్న
- గ్రౌండ్ సౌకర్యం సున్నా
- విద్యార్థి విద్యార్థినులు క్రీడల్లో ఎలా ప్రావీణ్యం సాధిస్తారు?
- ఇష్టానుసారంగా ఫీజులు వసూల్
- పట్టించుకోని ఎంఈవో, డీఈవో అధికారులు
-పట్టణ ప్రజల నుంచి విమర్శలు అధికంగానే ఉన్నాయి

నాగర్ కర్నూల్ డిసెంబర్ 20
(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట కేంద్రంలోని కృష్ణవేణి ప్రైవేట్ స్కూల్లో, మౌలిక వసతుల కల్పన ఏర్పాటులో యాజమాన్యం మర్చిపోయి విద్యార్థుల జీవితాలతో చెలగాటం, ఆడు తున్న పట్టించుకోని -మిగతా 2లో..




# రాజీమార్గమే రాజమార్గం

-డిసెంబర్ 21న జాతీయ లోక్ అదాలత్!
-వనపర్తి జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి ఐపీఎస్

2 లో



## రోడ్డు భద్రతా నియమాలు

# పాటించాలి

రోడ్డు భద్రత నియమాలు పాటించడం మనందరి బాధ్యత
రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
మాసోత్సవాలు-2026పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

2 లో



## భారీ వర్షాలు-వరదల నేపథ్యంలో జిల్లాలో 6 ప్రాంతాల్లో

# మాక్ డ్రిల్

- డిసెంబర్ 22న జాతీయ, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థల ఆదేశాల మేరకు నిర్వహణ

మహబూబ్‌నగర్ డిసెంబర్ 20
(ప్రజా జ్యోతి బ్యూరో)

భారీ వర్షాలు, వరదల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, చెరువులు పొంగిపొర్లే పరిస్థితుల్లో ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టే ఉద్దేశంతో మహబూబ్‌నగర్ జిల్లాలో డిసెంబర్ 22న ఆరు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తెలిపారు. జాతీయ, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థల ఆదేశాల మేరకు -మిగతా 2లో..



# కృష్ణవేణి ప్రైవేట్ స్కూల్లో మౌలిక వసతులు ఎక్కడ..?



విద్యాశాఖ అధికారులని సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి. ఆ స్కూల్లో నర్సరీ నుండి పదవ తరగతి వరకు 750 మంది విద్యార్థులతో కొనసాగుతున్న ఈ సమంత ప్లే గ్రౌండ్ లేకపోవడం ఆశ్చర్యకరం. కాగా ఇప్పటి కంప్యూటర్ యుగంలో విద్యార్థి విద్యార్థినీలకు విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమే.. అదేవిధంగా విద్యా హక్కు చట్టం అమలులో భాగంగా 25% ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఉచిత విద్య ఆంక్షలు బేఖాతాలు చేస్తున్న సంబంధిత విద్య అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఆరోపణలు అనేకంగానే ఉన్నాయి. ఇదిలా ఉండగా ప్రవేట్ యాజమాన్యం మౌలిక వసతుల కల్పన చేయకుండా ఇష్టానుసారంగా స్కూలు ఏర్పాటు చేసుకొని అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రుల నుంచి విమర్శలు ఉన్నాయి. ఆ స్కూల్లో ఫైర్ సేఫ్టీ గాని క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలన్న విద్యార్థులకు గ్రౌండ్ తప్పనిసరి అన్ని వసతులు ఉంటేనే జిల్లా అధికారి ప్రవేట్ స్కూల్ కు అనుమతులు ఇవ్వాలి, నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా నిబంధనలు పాటించకపోవడం ప్రశ్నార్థకంగా మారిపోయింది.

**పాఠశాలల్లో గ్రౌండ్ తప్పనిసరి**
**అచ్చంపేట ఎంఈఓ జీవన్ కుమార్**

ప్రవేట్ పాఠశాలల్లో క్రీడా ప్రాంగణం తప్పనిసరిగా ఉండాలని ప్రాంగణం ఉంటేనే విద్యతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణిస్తారని ఎంఈఓ జీవన్ కుమార్ పేర్కొన్నారు. ప్రవేట్ పాఠశాలల్లో ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని మా దృష్టికి కూడా వచ్చాయని అలాంటి స్కూల్ లపై సందర్శించి పరిశీలిస్తామన్నారు. కృష్ణవేణి స్కూల్లో గ్రౌండ్ లేదని ఎంఈఓ జీవన్ కుమార్ ని వివరణ అడుగగా ఆ స్కూల్లో విజిట్ చేసి సందర్శించి పరిశీలిస్తామని ఆయన వివరణలో పేర్కొన్నారు

# రాజీమార్గమే రాజమార్గం

**చిన్నంబావి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి)**

రాజీమార్గమే రాజమార్గం.. అని పోలీస్, న్యాయ శాఖ అధికారులు కక్షిదారులకు సూచిస్తున్నారు. డిసెంబర్ 21వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉన్నందున దీనిని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచిస్తున్నారు. రాజీపడటానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో కక్షిదారులు రాజీపడవచ్చని చెప్తున్నారు. క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దుకోవడానికి ఇదే సరైన అవకాశం అని సూచిస్తున్నారు. జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి ఐపీఎస్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ నెల డిసెంబర్ 21 (ఆదివారం)న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, క్షణికావేశంలో జరిగిన తప్పిదాల వల్ల అనవసరంగా కేసులు నమోదై, వ్యక్తుల జీవితాలు, కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఇలాంటి సమస్యలకు లోక్‌అదాలత్ ఒక సమర్థవంతమైన పరిష్కార వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా నమోదై, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రాజీ కుదుర్చుకునే అవకాశం గల కేసుల్లో ఇరువర్గాలు పరస్పర అవగాహనతో ముందుకు వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. జాతీయ లోక్‌అదాలత్‌లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన, కుటుంబ మరియు వైవాహిక సమస్యలు, బ్యాంకు రికవరీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర అంశాల్లో రాజీకి అవకాశం ఉంటుందని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరితగతిన పరిష్కారమై సమయం, ధనం రెండూ ఆదా అవుతాయని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కానిస్టేబుల్ స్థాయి నుంచి అధికారుల వరకూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాలకు కౌన్సెలింగ్ నిర్వహించాలని పోలీస్, న్యాయ శాఖ ఉన్నతాధికారులు సూచిస్తున్నారు. వీలైనన్ని ఎక్కువల కేసులు రాజీ పడేలా ఎవరికి వారుగా చొరవ తీసుకోవాలని చెప్తున్నారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా కేసులకు సత్వర పరిష్కారం దొరుకుతుందని కక్షిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు.

## భారీ వర్షాలు-వరదల నేపథ్యంలో జిల్లాలో 6 ప్రాంతాల్లో

# మాక్ డ్రిల్

ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మాక్ డ్రిల్ నిర్వహణపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీసీ కాన్ఫరెన్స్ హాల్‌లో రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, ఇరిగేషన్, వైద్య ఆరోగ్య, ఆర్%డ%బి, పరిశ్రమల శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.

అదనపు కలెక్టర్ వివరాల ప్రకారం, జడ్చర్ల ఏరియా ఆసుపత్రిలో వరదల వల్ల లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ఆసుపత్రి గ్రౌండ్ ఫ్లోర్‌లోకి వరద నీరు చేరితే చేపట్టాల్సిన చర్యలు, కృష్ణసాగర్ చెరువులో నీటి మట్టం పెరిగి వ్యక్తి కొట్టుకుపోవడం, మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని రామయ్య బౌలిలో వర్షపు వరద నీరు ఇండ్లలోకి రావడం, దివిటిపల్లిలో అమర రాజా బ్యాటరీకు వెళ్లే రోడ్డు తెగిపోవడం, మోదెం కుంట చెరువు పొంగి లోతట్టు కాలనీలు జలమయం కావడం, కృష్ణసాగర్ చెరువు వద్ద పశువులు వరదల్లో చిక్కుకుపోవడం వంటి పరిస్థితులను మాక్ డ్రిల్‌లో ప్రాయోగికంగా నిర్వహిస్తారు. వరదల సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో రక్షణ చర్యలు, సహాయక చర్యలు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, గాయపడిన వారికి తక్షణ వైద్య సేవలు అందించే విధానాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ మాక్ డ్రిల్ ద్వారా సమగ్ర అవగాహన పెంపొందిస్తామని అన్నారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి కిషోర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. మధుసూదన్ గౌడ్, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. కృష్ణ, ఇరిగేషన్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు తదితర అధికారులు పాల్గొన్నారు. ప్రకృతి విపత్తులు లేదా పారిశ్రామిక ప్రమాదాల సమయంలో నష్టాన్ని తగ్గించేందుకు ఇటువంటి మాక్ డ్రిల్లు ఎంతో ఉపయోగకరమని అధికారులు పేర్కొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు

# పాటించాలి

నాగర్ కర్నూల్ :

రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అని రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, రవాణా, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ ఏడీజీ మహేష్ ఎం భగవత్, జాతీయ రహదారుల, ఆర్టీసీ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖా అధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్ , అదనపు కలెక్టర్ పి అమరేందర్, ఆర్టిఏ మెంబర్ ఏ గోపాల్ రెడ్డి, డిప్యూటీ- సీఈవో గోపాల్ నాయక్, ఇతర అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేవారని, గత ఏడాది నుంచి మాసోత్సవాలు చేపడుతున్నామని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.... జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లాలోని రహదారి భద్రత, రోడ్డు ప్రమాదాలు నివారించడానికి రోడ్ సేఫ్టీ%అ% మాసంలో విద్యార్థులను , ఉద్యో గులను, వివిధ సంస్థలను భాగస్వామ్యం చేసేలా వారికి అవగాహన సదస్సు, కార్యక్రమం నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు- కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు మూడు శాఖలతో కార్యాచరణ ప్రణాళికలను రూపొం దించినట్లు- తెలిపారు. ముఖ్యంగా రోడ్ల మరమ్మతులకు ఇంజనీరింగ్ శాఖ, అవగాహనకు విద్యార్థి స్థాయి నుండి విద్యార్థులకు అవగాహన కల్పించేలా విద్యా శాఖ, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు మొదటి గంటలోపు తీసుకోవలసిన జాగ్రత్తలతో ప్రథమ చికిత్స అందేలా చర్యలు తీసుకునేలా వైద్యారోగ్య శాఖతో ప్రత్యేక కార్యాచరణను రూపొందిం చినట్లు- కలెక్టర్ వివరించారు. అదేవిధంగా జిల్లాల్లో 18 బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని పోలీసు ఇతర శాఖలతో తనిఖీ చేసి బ్లాక్ స్పాట్లను తనిఖీ ప్రమాద రహితంగా రోడ్ల జాగ్రత్తలు తీసుకుంటామని, వాటి పరిష్కారానికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని, రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ కి తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ.... జిల్లాలో ఇతర శాఖలతో సమిష్టిగా పనిచేసే ప్రమాదాలను నివారించేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఈ సందర్భంగా వివరించారు.

## రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు

గద్వాల :

జోగులాంబ గద్వాల జిల్లా:జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని జనవరి నెలలో రహదారి భద్రతపై జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు- జిల్లాఅదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జనవరి నెలలో నిర్వహించే అవగాహన కార్యక్రమాలకు సంబంధించి రవాణా శాఖ ఆధ్వర్యంలో శనివారం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏటా రహదారి ప్రమాదాల కారణంగా ఎంతోమంది మరణించడం, గాయాల పాలవడంతో బాధిత కుటు-ంబాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటు-న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుటు-ంబ యజమానులు మృత్యువాత పడితే వారిపై ఆధారపడ్డ కుటు-ంబ సభ్యుల బాధలు వేదనకు గురి చేస్తాయన్నారు. రహదారి ప్రమాదాలకు అనేక కారణాలు ఉండడంతో సంబంధిత శాఖల అధికారులందరూ ప్రమాదాల నివారణకు తమ వంతుగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రవాణా, పోలీస్, అబ్కారి, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులందరూ సమన్వయంతో జనవరి నెలలో నిర్వహించే మాసోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి వీసీలో పాల్గొన్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రహదారి భద్రతపై సంబంధిత శాఖల అధికారులతో ఈ ఏడాది ఒక సమావేశం నిర్వహించామని, ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకుంటు-న్నామని చెప్పారు. జనవరిలో నిర్వహించే మాసోత్సవాలను విజయవంతం చేసేందుకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు- పేర్కొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులు విద్యార్థులు

**వంగూర్ డిసెంబర్20(ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో టాయిలెట్స్ లేక ఉపాధ్యాయులు ,విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. శనివారం ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ ఉండడంవల్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అందులో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు టాయిలెట్స్ లేక ఇబ్బంది పడుతూ, ఒకే టాయిలెట్స్ లో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒకరి తర్వాత ఒకరు వాడుకుంటున్నారు. గతంలో ఈ స్కూల్ కి బాత్రూమ్స్ మంజూరైన ఇంకా వాటిని కంప్లీట్ చేయకుండా ముందుగానే గత ఆరు నెలల కిందనే గ్రామపంచాయతీ నుండి నిధులు తీసుకున్నారు. కాంట్రాక్టర్ ఎర్ర తిరుమలయ్య బాత్రూమ్స్ లాక్ వేసుకుని స్కూలు ఉపాధ్యాయులకు ఇవ్వకుండా వాటి కనెక్షన్ కూడా నిలిపివేశారు. దానికిగాను ఏఈ మణిపాల్ కు చెప్పినా కూడా స్పందించడం లేదని విద్యార్థు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ విషయం తెలుసుకొని ఎంపీడీవో గారు తక్షణమే



వారి పైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై అక్రమ కేసులు చేస్తే సహించేది లేదు

**మాగనూర్, డిసెంబర్ 20(ప్రజా జ్యోతి)**
సమాజంలో నిరంతరం సమస్యల పరిష్కారానికి పెన్నుతో పోరాడుతున్న జర్నలిస్టులపై అక్రమ కేసులు పెడితే సహించేది లేదని మాగనూరు మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దండు రాము శనివారం ఒక ప్రకటన డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే... ఈనెల 17వ తేదీన నారాయణపేట జిల్లా కేంద్రంలో బస్సుల కొరత పై సాక్షి దినపత్రిక విలేకర్ రాజేష్ తో పాటు మరో విలేకర్ శంకర్ పై వివిధ సెక్షన్ల కింద అక్రమ కేసులు పెట్టడం ఏంటని అన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న విలేకరులను ఇలా కేసులతో భయపట్టించడం సహించేది లేదని ఎన్ని అక్రమ కేసులు పెట్టిన వెనక్కు తగ్గేది లేదని అన్నారు. విద్యార్థులకు సరిపడా బస్సులను అందుబాటులో ఉంచకుండా నిజాన్ని దాచే ప్రయత్నంలో భాగంగానే ఈరోజు జర్నలిస్టులపై అక్రమ కేసులు బస్సు డిపో యజమాన్యం బనాయించిందని అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టు మిత్రులు ఏకతాటిపైకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు నారాయణపేట జిల్లా కేంద్రంలో జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని అదేవిధంగా పల్లెల్లో పట్టణాల్లో విద్యార్థులు సరిపడా బస్సులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాగనూర్ ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రహ్లాద్ రెడ్డి నాగేష్, రమేష్ గౌడ్, కథలప్ప, ఆంజనేయులు, రాజు, శివ ,నరేష్, సగరం రాజు, శ్రీనివాసులు, సురేష్ భాస్కర్ తదితరులు ఉన్నారు.

# ట్రాలీని తొలగించి మానవత్వం చాటుకున్న ఎస్డిఆర్ఎఫ్ బృందం



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 20:**
శంషాబాద్ వద్ద రోడ్డుపై పడిపోయిన వాటర్ ట్రాలీని తొలగించి మానవత్వం చాటుకున్న ఎస్డిఆర్ఎఫ్ బృందం ఎర్రవల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి పదవ బెటాలియన్ బృందం హైదరాబాద్ లో ఒక నెల ట్రైనింగ్ పూర్తి చేసుకుని బీచుపల్లి 10వ బెటాలియన్ కు తిరిగి వస్తున్న క్రమంలో శంషాబాద్ ఫ్లై ఓవర్ సమీపంలో వాటర్ బాటిల్స్ తీసుకుపోతున్న ట్రాలీ ఆటో అదుపు తప్పి రోడ్డుపై పడిపోవడం గమనించారు. ఈ ఘటనతో రహదారిపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడే పరిస్థితి నెలకొంది. ఈ విషయాన్ని గమనించిన ఎస్డిఆర్ఎఫ్ బృందం తక్షణమే స్పందించి, ప్రమాద స్థలానికి చేరుకుని తమ శిక్షణలో పొందిన నైపుణ్యాన్ని ఉపయోగించి ఆటో ట్రాలీని రోడ్డుపై నుంచి తొలగించి చెల్లాచెదురుగా పడి ఉన్న వాటర్ బాటిల్స్ తీసి నేషనల్ హైవేపై ట్రాఫిక్ క్లియర్ చేశారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రహదారిని క్లియర్ చేసి ట్రాఫిక్‌ను సజావుగా కొనసాగేందుకు సహకరించారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రాణహాని జరగలేదు. ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది చూపిన ఈ మానవతా దృక్పథం కర్తవ్య నిబద్ధతను గమనించిన స్థానిక ప్రజలు మరియు ప్రయాణికులు పోలీసు అధికారులు సిబ్బందిపై ప్రశంసల వర్షం కురిపించారు. ప్రజల భద్రతే ధ్యేయంగా ఎప్పటికప్పుడు సేవలందిస్తున్న ఎస్డిఆర్ఎఫ్ బృందం ఈ ఘటన ద్వారా మరోసారి తమ సేవాభావాన్ని చాటుకుంది. ఈ విషయం తెలుసుకున్న కమాండెంట్ ఎం జయరాజు, శంషాబాద్ ఘటనలో తక్షణ స్పందనతో మానవత్వం చాటుకున్న ఎస్డిఆర్ఎఫ్ బృందాన్ని ప్రశంసించారు.

# గ్రామీణ ఉపాధి పథకం గాంధీ పేరు ను తొలగించడానికి కుట్ర పడుతున్న మోడీ





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 20:**
గాంధీ అంటే పేరు కాదు గాంధీ అంటే దేశ ప్రజల గుండె చప్పుడు
టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు జూపల్లి కృష్ణారావు,వాకిటి శ్రీహరి, అజారుద్దీన్,దుదిల్ల శ్రీధర్ బాబు గార్లతో కలిసి పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం మోడీ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఏఐసీసీ పిలుపు మేరకు శనివారం రోజున సికింద్రబాద్ ప్యారడైజ్ దగ్గర్లోని ఎంజి రోడ్డులో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నల్లచొక్కా ధరించి ధర్నా కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలిపారు.

# విద్యార్థుల ఆరోగ్యముపై తల్లి దండ్రులు దృష్టి సారించాలి





**మునిపల్లి, డిసెంబర్ 20(ప్రజాజ్యోతి):**
విద్యార్థుల ఆరోగ్యము, ఎదుగుదలపైన తల్లి దండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులు తల్లి దండ్రులకు సూచించారు. శనివారం రోజున మండల పరిధిలోని తాటిపల్లి గ్రామములోగల జడ్. పి హెచ్.ఎస్.ఉన్నత పాఠశాల లో విద్యార్థుల తల్లి దండ్రులకు సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ,విద్యారులు తీసుకుంటున్న తిను బండారాలను తగ్గించాలని పిలుపు ని చ్చారు.కుటుం బములో వండుకున్న ఆహారాలను తినాలని, ఫాస్ట్ ఫుడ్ సంస్కృతికి దూరంగా ఉండాలను చెప్పారు.విద్యార్థులు ఇప్పటి నుంచి శారీరక శ్రమ,అలవర్చుకోవాలని ,సమయపాలన అలవర్చుకొని శ్రద్ధగా చదువుకో వాలని అన్నారు.తల్లి దండ్రులు,ఉపాధ్యాలు చెప్పిన మాటలు విని మంచి భవిషత్తు నిర్మించుకోవాలని ఉపదేశించారు.ఇప్పటి నుంచి రాబోయే రోజుల్లో భాధ్యతగా చదువుకోవాలని,వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాలకు ,గ్రామానికి,తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని కోరారు.ఈ కార్య క్రమంలో,ఉపాధ్యాయులు,దుర్గయ్య,జనార్ధన్,నాగబాబు, శ్రీ లత,సంగమేశ్వర్,తల్లి దండ్రులు నాగయ్య, పరు శురామ్,బుజ్జమ్మ, శోభ,దావీద్, నర్సింలుమహేశ్ కుమార్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):**
కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన కొత్తల్ల బలరాం అనారోగ్యంతో మరణించారు ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ నిజాముద్దీన్, వెంటనే వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు అధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసానిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 5000/– రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసనిచ్చారు. అందజేసిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, మాజీ సర్పంచ్ దేశం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, విజయ డైరీ చైర్మన్ కంకల శ్రీశైలం, మాజీ విజయ డైరీ చైర్మన్ పురం రాంరెడ్డి వార్డు సభ్యులు కిషోర్, డొక్క మల్లేష్, కంకల జంగమయ్య, తాండ్ర తిరుపతి బిఆర్ యస్ పార్టీ యువ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు



# జిల్లా స్థాయి గణిత ప్రతిభ పరీక్షకు ఎంపికైన విద్యార్థులు

### పీయం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరగిద్ద ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్



**దామరగిద్ద డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండల కేంద్రంలోని పీయం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండల తెలంగాణ రాష్ట్ర గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి గణిత ప్రతిభ పరీక్షకు మండలంలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ పరీక్షలో వివిధ పాఠశాలల నుంచి మొత్తం 18 మంది విద్యార్థులు విజేతలుగా నిలవగా అందులో తెలుగు మీడియం నుంచి 3 మంది ఇంగ్లీషు మీడియం నుంచి 4 మంది విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.విజేతలైన విద్యార్థులను జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజులు మండల విద్యాశాఖాధికారి కృష్ణారెడ్డి పీయం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరగిద్ద ప్రధానోపాధ్యాయులు సురేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్యాతన్‌పల్లి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజులు మాట్లాడుతూ విద్యార్థులు గణితంలో ప్రతిభ కనబర్చడం అభినందనీయమని పేర్కొంటూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎంపికైన 7 మంది విద్యార్థులు ఈ నెల 30న నిర్వహించనున్న జిల్లాస్థాయి గణిత ప్రతిభ పరీక్షలో పాల్గొంటున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది శంబులింగం సంతోష్‌కుమార్ బాలరాజ్ తిపన్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాల నాయకుల మీద, జర్నలిస్టుల మీద కేసులను ఎత్తేయాలి

### కెంచ్ నారాయణ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ టౌన్ కార్యదర్శి

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 20( ప్రజా జ్యోతి)** నారాయణపేట జిల్లా కేంద్రంలో విద్యార్థుల సమస్యల మీద పోరాడుతున్న విద్యార్థి సంఘాల నాయకుల మీద జర్నలిస్టుల మీద పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలి అని డిమాండ్ చేశారు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ టౌన్ కార్యదర్శి కెంచ్ నారాయణ, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకపక్క విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులకు న్యాయం కోసం పోరాడుతున్న విద్యార్థి సంఘాల నాయకుల మీద కేసులు పెట్టడం దారుణం, వారి స్వలంబన కోసం కాకుండా విద్యార్థుల కోసం పోరాడుతుంటే ఆర్టీసీ వారు కేసులు పెట్టడం సరైన పద్ధతి కాదుఅని అధికారులు తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు, మరోపక్క ప్రతి సమస్యను ప్రజల సమస్యలుగా మార్చుకుంటూ ప్రజల కోసం ప్రజా సమాచారం కోసం విద్యార్థుల సమస్యలను సమాజానికి తెలియాలని చెప్పి వార్తలు కవరేజ్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టుల మీద కేసులు పెట్టాలని ఆదేశించడం సరైన పద్ధతి కాదని ఇప్పటికైనా వారు తీరు మార్చుకొని విద్యార్థి సంఘాల నాయకులు మీద జర్నలిస్టుల మీద పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు , లేకపోతే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ తరఫున జర్నలిస్టుల కు విద్యార్థి సంఘాల నాయకుల తరఫున పార్టీ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు




# లీగల్ మెట్రాలజీ విస్తృత తనిఖీలు

**- మహబూబ్‌నగర్‌లో 50 కేసులు నమోదు**
**- ప్యాకేజ్డ్ కమోడిటీల నిబంధనల ఉల్లంఘనపై చర్యలు**



**మహబూబ్‌నగర్ డిసెంబర్ 20 ( ప్రజా జ్యోతి బ్యూరో)** ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ సిద్ధార్థ కుమార్ పర్యవేక్షణలో శనివారం మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. వినియోగదారుల హితాన్ని కాపాడే దిశగా చేపట్టిన ఈ తనిఖీల్లో ప్యాకేజ్డ్ కమోడిటీల నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకున్నారు.ఈ తనిఖీల్లో నల్గొండ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి వి. శ్రీనివాస్, మహబూబ్‌నగర్ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి పి. రవీందర్, వనపర్తి జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి జి. రవీందర్, యాదాద్రి భువనగిరి జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి కె. వెంకటేశ్వర్లు, నాగర్‌కర్నూల్ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి పి. నాగేశ్వర్ రావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.మహబూబ్‌నగర్ పట్టణంలోని రెడీమేడ్, క్లాత్, జ్యువెలరీ షాపులు, మొబైల్ షాపులు, ఆటోమొబైల్, ఎలక్ట్రికల్స్, కిరాణా, ఇంజనీరింగ్, హార్డ్‌వేర్, ఎరువుల దుకాణాలు, ఏజెన్సీలలో తనిఖీలు చేపట్టారు. ప్యాకేజీ కమోడిటీలపై ధర (రూ.), తయారీ తేదీ, తయారీదారుడి చిరునామా తదితర తప్పనిసరి వివరాలు లేకపోవడంతో మొత్తం 50 కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.వినియోగదారులను మోసం చేసే చర్యలను సహించబోమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని లీగల్ మెట్రాలజీ అధికారులు స్పష్టం చేశారు.

## యంగంపల్లి తండా వేమకల్ మల్లేశ్వరం గ్రామా పొలాల సమీపంలో పెద్దపులి సంచారం

**కొల్లాపూర్ డిసెంబర్ 20 ప్రజా జ్యోతి** పెండ్లవెల్లి మండల మల్లేశ్వరం వేమ్కల్ ఎ గంపల్లి తండా పొలాల సమీపంలో పెద్దపులి తిరుగుతుందని ఫారెస్ట్ అధికారులు గ్రామాలకు వెళ్లి సెంటర్ దగ్గర సమావేశం చేసి పెద్దపులి తిరుగుతున్నట్లు ప్రజలకు సమాచారం తెలుపుతున్నారు. వ్యవసాయ పొలాలలో పెద్దపులి జాడలు పొలాలలో కనిపించినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు కృష్ణా నది ప్రాంతాల వైపు ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలి పెద్దపులి తిరుగుతున్నందువలన జాగ్రత్తగా వ్యవసాయ పొలాలలో కావాలి కాస్తున్న రైతులకు రాత్రి సమయాల్లో రోడ్డుమీద రాకపోకల ప్రజలకు ఏ క్షణాన ఏం జరుగుతున్నదో తెలియదు కాబట్టి ఈ ప్రాంతాలలో పెద్దపులి తిరుగుతున్నందువలన ముందు జాగ్రత్తలు పాటించాలని ఫారెస్ట్ అధికారులు మల్లేశ్వరం గ్రామంలో డప్పు మేళంతో గ్రామ ప్రజలకు సమాచారం ఇచ్చారు.



# మొగులమడకలో తాళం వేసిన ఇంట్లో భారీ చోరీ

**- ఎస్ఐ పి రాజు**







**దామరగిద్ద డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండలంలోని మొగులమడక గ్రామంలో గురువారం మధ్యాహ్నం భారీ చోరీ జరిగింది. ఎస్ఐ పి. రాజు వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కోనేపురం వెంకటేష్ తండ్రి ఆశప్ప కుటుంబ సభ్యులందరూ ఈ నెల 18న కర్ణాటక రాష్ట్రం చింతకుంటలో జరిగిన ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొనటానికి ఇంటికి తాళం వేసి వెళ్లారు.
ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గుర్తుతెలియని దొంగలు సుమారు మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఇంటి తాళం పగలగొట్టి లోనికి చొరబడ్డారు. బీరువా పెట్టెలో భద్రపరిచిన 1 తులం బంగారు ఆభరణాలు 18 తులాల వెండి అలాగే రూ.50,000 నగదు దొంగలు తీసుకుని పరారయ్యారు. ఇంటి యజమాని కోనేపురం వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని ఎస్ఐ రాజు తెలిపారు. దొంగల ఆచూకీ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## రాంపూర్‌లో డ్రిప్ సిస్టం ద్వారా ఉపసర్పంచ్ ఎన్నిక



**నర్వ డిసెంబరు 20 ప్రజా జ్యోతి** నారాయణపేట జిల్లా నర్వ మండలం రాంపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీలకు జరిగిన ఎన్నికల్లో ఉపసర్పంచ్ ఎన్నిక వాయిదా జరిగింది. ఈరోజు నర్వ తహసిల్దార్ మల్లారెడ్డి గారి అధ్యక్షతన జరిగిన ఉపసర్పంచ్ ఎన్నికల ప్రక్రియ కోరం లేకపోవడంతో డిప్ సిస్టం ద్వారా నిర్వహించడం జరిగింది డిప్ సిస్టంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన రఫిక్ ఉపసర్పంచ్ గా ఎన్నిక కావడం జరిగింది. అని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు

## వ్యక్తి అదృశ్యం



**కొల్లాపూర్ డిసెంబర్ 20 ప్రజా జ్యోతి** పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామం నివాసి అయిన సులగిరి నరసింహ తండ్రి సిద్దయ్య తప్పిపోయాడు.పేరు సూలిగిరి నరసింహ సిద్దయ్య తండ్రి కర్రే దానయ్యజటప్రోల్ గ్రామం పెంట్లవెల్లి మండలం నాగర్ కర్నూల్ జిల్లా.ఇతనికి ఇద్దరు కుమారులు ఒక్క కూతురు ఉంది.పై ఫోటోలో ఉన్న వ్యక్తి ఎక్కడైనా కనపడుతే దయచేసి ఈ ఫోన్ నెంబర్ కి ఫోన్ 9581565260 చేయగలరు వారి కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు జిల్లాలో మండలాలలో గ్రామాలలో కానీ ఎక్కడైనా కనపడితే సమాచారం ఇవ్వండి.

# రాంపూర్‌లో...ఉప సర్పంచ్ ఎన్నిక మళ్లీ నిర్వహించాలి

## ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా.



**నర్వ డిసెంబర్ 20 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండలం మండలం రాంపూర్ గ్రామ ఉపసర్పంచ్ ఎన్నిక లు ఏకపక్షంగా వ్యవహరించారని లక్కీ డ్రిప్పులో ఇద్దరు వార్డ్ మెంబర్ల పేర్లు రాసి కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన వ్యక్తులకు ఉపసర్పంచ్ డ్రాలో తీశారని అందుకు నిరసనగా నర్వ ఎంపీడీవో కార్యాలయం ముందు శనివారం రాంపూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన నూతన సర్పంచ్ నాగరాజు తో పాటు.రాంపూర్ గ్రామస్తులు ధర్నా నిర్వహించారు ఉపసర్పంచ్ ఎన్నిక మళ్లీ నిర్వహించాలని అధికారులకు విన్నవించారు గ్రామంలో 10 వార్డులకు గాను కాంగ్రెస్ మద్దతు దారులు ముగ్గురు వార్డు మెంబర్లు గెలుపొందగా బి ఆర్ఎస్ మద్దతు దారులు ముగ్గురు వార్డ్ నెంబర్లు గెలుపొందారు ఇండిపెండెంట్ సర్పంచుకు సంబంధించి ముగ్గురు వార్డు మెంబర్లు గెలుపొందగా బిజెపి నుంచి ఒక వార్డ్ మెంబర్ గెలుపొందారు బిజెపి బి ఆర్ఎస్ పొత్తులో భాగంగా 4 వార్డ్ మెంబర్లను కైవసం చేసుకున్నారు కౌంటింగ్ రోజే ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించాలని కొందరువార్డు సభ్యులు అధికారులకు విన్నవించగా పట్టించుకోలేదని వారన్నారు శనివారం గ్రామపంచాయతీలో అధికార బృందం లక్కీ డ్రిప్ ద్వారా ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించగా కాంగ్రెస్ మద్దతు వార్డు సభ్యులకు ఉపసర్పంచ్ పదవి వరించడం జరిగింది

.

గ్రామస్తులు ఏమంటున్నారంటే........

పదిమంది వార్డు సభ్యులకు సమాచారం అధికారులు చేరవేసి వారిని గ్రామపంచాయతీలో సమావేశం ఏర్పాటు చేసి మీలో ఉప సర్పంచ్ ఎవరు ఉంటారు ఒక వార్డ్ సభ్యుడు బలపరచాలని సూచించాలి కానీ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నేరేగా వచ్చి కేవలం కాంగ్రెస్ మద్దతుదారులైన వారి సభ్యులకు లక్కీ డ్రా లో పేర్లు రాసి మిగతా వారి పేర్లు రాయకుండా డ్రా తీసి ఉపసర్పంచిని ప్రకటించడం ఎంతవరకు సమంజసం అని అధికారుల తీరుపై గ్రామస్తులు మండిపడ్డారు

**అధికారుల వివరణ కోరగా ఏమంటున్నారంటే.....**

గ్రామంలో ఉప సర్పంచ్ ఎన్నిక కౌంటింగ్ రోజే నిర్వహించాలి కానీ సమయం ఇచ్చాము ఎవరు రావడం లేదు ప్రభుత్వ రూల్స్ ప్రకారం వార్డు సభ్యుల పదిమంది కోరం లేకపోవడంతో వారిపేర్లు రాసి లక్కీ డ్రా లో వేయడం జరిగింది ఒకరి పేరు వచ్చింది వారి పేరును ఉప సర్పంచ్ గా ప్రకటించడం జరిగిందని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు

# ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల సమస్యలపై గళమెత్తిన యూనియన్

## – మహబూబ్‌నగర్‌లో డిసిసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్‌కు ఘన సన్మానం




**మహబూబ్‌నగర్ డిసెంబర్ 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్%–%327 ఆధ్వర్యంలో శనివారం నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసీ) అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్‌కు చెందిన విద్యుత్తు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్%–%327 సభ్యులు తమ సమస్యలను డిసిసీ అధ్యక్షుడి దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం 8 గంటల పని విధానం ఉండాల్సిన చోట 10 గంటలు పని చేయించడంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. అధికారులకు, పై అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా అధికారుల వద్ద తమ సమస్యలను పరిష్కరించేందుకు సహకరించాలని డిసిసీ అధ్యక్షుడిని కోరారు.ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, విద్యుత్తు ఉద్యోగుల న్యాయమైన సమస్యలను తమ యూనియన్ మరియు పార్టీ స్థాయిలో జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకుమార్ గౌడ్, మహబూబ్‌నగర్ జిల్లా నియోజకవర్గ కోఆర్డినేటర్ బేకరీ మధుసూదన్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు రాముల్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రామ్మోహన్, మాజీ కౌన్సిలర్ బాలస్వామి, ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్%–%327 రివిజన్ ప్రెసిడెంట్ బాబు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా, పెంటయ్య, బలరాం, ఉదయ్ కుమార్, రవి, రోజా రాణి, మల్లేశ్వరి తదితర మహిళా సోదరమణులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యుత్తు ఉద్యోగులు, కార్మిక సోదరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# క్రీస్తు బోధనలు విశ్వశాంతికి సోపానం

## – కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ఏసుక్రీస్తు బోధనలు విశ్వశాంతికి సోపానమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఏసుక్రీస్తు ఈ లోకానికి ప్రేమ, క్షమ, త్యాగం, సేవ వంటి అమూల్యమైన విలువలను బోధించారని గుర్తు చేశారు. క్రైస్తవుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రతి ఏడాది సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని చెప్పారు.

డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రేమకు, శాంతికి, సేవాభావానికి యేసుక్రీస్తు ప్రతిరూపమని అన్నారు. పరోపకారం, ప్రాణుల పట్ల సేవాభావం అలవర్చుకోవాలని సూచించారు. జిల్లాలో అన్ని మతాల పండుగలను ప్రజలు కలిసిమెలిసి జరుపుకోవడం సౌహార్దానికి నిదర్శనమని పేర్కొన్నారు. అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధియే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, నాయకులు చంద్రకుమార్ గౌడ్, వినోద్ కుమార్, ఎన్.పీ. వెంకటేశ్, జహీర్ అఖ్తర్, సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, బెక్కరి మధుసూదన్ రెడ్డి, అజ్మత్ అలీ, రాములు యాదవ్, నాగరాజు, ప్రవీణ్ కుమార్, పక్రు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



# మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

## –షీ టీమ్ ఏ.ఎస్.ఐ విజయలక్ష్మి






**నగర్ కర్నూల్ : డిసెంబర్ 20ప్రజా జ్యోతి**

మహిళల పట్ల,అమ్మాయిల పట్ల అసభ్యంగాప్రవర్తించినా,లైంగిక దాడులకు పాల్పడినాకఠిన చర్యలు తప్పవని షీ టీమ్ ఏ ఎస్.ఐవిజయలక్ష్మి అన్నారు.శనివారం పెద్దకొత్తపల్లి మండలం సాతపూర్ గ్రామం లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో షీ టీం అవగాహన కార్యక్రమాన్నినిర్వహించారు.ఈ సందర్బంగా విజయలక్ష్మి మాట్లాడుతూ “మేము అండగా ఉంటాం!మీరు ధైర్యంగా ముందుకు రండి”అని విద్యార్థినులకు భరోసా ఇచ్చారు.అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన,లైంగిక దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు.మహిళలు, బాలికలు ఏమైన ఇబ్బంది ఎదురైతే వెంటనే షీ టీం నెంబర్ 8712657676 కి కాల్ చేయాలని, భరోసా కేంద్రంద్వారా పోలీసు సహకారం,న్యాయ, వైద్య సేవలు,కౌన్సెలింగ్ అందిస్తున్నామని బాధిత మహిళలకు సఖీ సెంటర్ అండగా ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో షీ టీం సభ్యులువెంకటయ్య,ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్,ఉపాధ్యాయులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

# మదర్సా ఇస్లామియా కాషిఫ్ ఉల్ ఉలోమ్ పాఠశాలకు కంప్యూటర్ అందజేత

## – డిజిటల్ విద్యతోనే విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ నగరంలోని బాయమ్మ తోట, కమలా నెహ్రూ కాలనీలో ఉన్న మదర్సా ఇస్లామియా కాషిఫ్ ఉల్ ఉలోమ్ పాఠశాలకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన స్వంత నిధులతో ఒక కంప్యూటర్‌ను అందజేశారు. పాఠశాల నిర్వాహకుల అభ్యర్థన మేరకు ఈ కార్యక్రమం మహబూబ్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మారుతున్న కాలానుగుణంగా విద్యా విధానాల్లో కూడా మార్పులు అవసరమని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్య అందినప్పుడే విద్యార్థులు భవిష్యత్తులో పోటీ ప్రపంచాన్ని ధైర్యంగా ఎదుర్కోగలుగుతారని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించే దిశగా ప్రతి పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యమని తెలిపారు. నాణ్యమైన విద్య అందించేందుకు, ముఖ్యంగా పేద మరియు మైనారిటీ విద్యార్థుల అభ్యున్నతికి తనవంతు కృషి నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కంప్యూటర్ వితరణతో పాఠశాలలో డిజిటల్ విద్యకు మరింత ఊతం లభిస్తుందని, విద్యార్థుల విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని పాఠశాల నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, పాఠశాల ప్రతినిధులు సయ్యద్ నూర్ హుస్సేన్ (నూర్ భాయ్), నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో టి.ఎస్. సదాలక్ష్మి విగ్రహ ఏర్పాటు చేస్తాం

**– తొలి తరం తెలంగాణ ఉద్యమకారులకు తగిన గౌరవం తప్పనిసరి : -ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్‌నగర్ డిసెంబర్ 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
తెలంగాణ తొలి తరం ఉద్యమకారిణి, స్వర్గీయ టి.ఎస్. సదాలక్ష్మి విగ్రహాన్ని రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల దళిత ఫోరం ఆధ్వర్యంలో ఫోరం నాయకులు, ఉద్యమకారులు మహబూబ్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ చరిత్రలో తొలి తరం ఉద్యమకారుల త్యాగాలు, పోరాటాలే రాష్ట్ర సాధనకు బలమైన పునాదులని అన్నారు. 1957లో కామారెడ్డి నుంచి శాసనసభకు ఎన్నికైన టి.ఎస్. సదాలక్ష్మి ప్రజాసేవకు అంకితమై, దళితులు, వెనుకబడిన వర్గాలు, మహిళల హక్కుల కోసం నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు.
ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో సదాలక్ష్మి ముందువరుసలో నిలిచి చురుకుగా పాల్గొన్నారని, ఉద్యమకారులపై జరిగిన అణచివేతలను ఎదుర్కొంటూ ధైర్యంగా పోరాడారని తెలిపారు. తెలంగాణ గళాన్ని శాసనసభలో గట్టిగా వినిపించిన నేతగా ఆమె చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. తెలంగాణ ఉద్యమం సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం జరిగిన మహా పోరాటమని, ఆ ఉద్యమానికి పునాది వేసిన తొలి తరం ఉద్యమకారులకు తగిన గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అందులో భాగంగానే హైదరాబాద్‌లో టి.ఎస్. సదాలక్ష్మి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆమె సేవలను చిరస్థాయిగా నిలిపి, రాబోయే తరాలకు ఉద్యమ స్ఫూర్తిని అందించవచ్చని స్పష్టం చేశారు. ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తక్షణ నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సిరిసనోల బాల్ రాజు మాదిగ, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బోయపల్లి నర్సింహులు మాదిగ, పోరాటాల రామన్న, యామికి రమేష్, టంకర బుచ్చన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్లెయిమ్ కాని ఆస్తులు తిరిగి పొందే సువర్ణావకాశం

**– డిసెంబర్ 24న కలెక్టరేట్‌లో 'మీ డబ్బు-మీ హక్కు' ప్రత్యేక శిబిరం**

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 20 ( ప్రజా జ్యోతి బ్యూరో)**
సంవత్సరాల తరబడి క్లెయిమ్ చేసుకోని ఆర్థిక ఆస్తులను ప్రజలు తిరిగి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'మీ డబ్బు%-%మీ హక్కు' కార్యక్రమం కింద డిసెంబర్ 24 సోమ వారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ (ఎల్‌డీఎం) చంద్రశేఖర్ తెలిపారు. ఈ శిబిరం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, డివిడెంట్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా పాలసీలు తదితర ఆర్థిక ఆస్తులను వాస్తవ యజమానులు సులభంగా పొందేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజల సొమ్ము తిరిగి యజమానులకే చేరాలన్న ప్రభుత్వ సంకల్పానికి ఈ కార్యక్రమం నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఆర్బీఐ, ఐఆర్డీఐఏ, పీఎఫ్ఆర్‌డీఏ వంటి జాతీయస్థాయి సంస్థలు, బ్యాంకులు, బీమా కంపెనీలు సంయుక్తంగా ఈ శిబిరాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. శిబిరంలో ఆస్తుల స్వాధీనంపై ప్రజలకు మార్గనిర్దేశం చేయడంతో పాటు, అవసరమైన పత్రాల పరిశీలన, ధ్రువీకరణ కూడా చేపడతామని వివరించారు. ప్రత్యేకంగా బ్యాంకుల్లో పదేళ్లకు పైగా క్లెయిమ్ చేయని డిపాజిట్లు ఉన్న పౌరులు, ఆర్బీఐ నిర్వహిస్తున్న UDGAM వెబ్‌సైట్ ద్వారా (https://udgam.rbi.org.in) తమ వివరాలను సులభంగా పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవచ్చని సూచించారు. వారసత్వ సమస్యలు, చిరునామా మార్పులు, వయోభారితులు, నిర్జీవ బ్యాంకు ఖాతాలు వంటి కారణాల వల్ల అనేక ఆస్తులు క్లెయిమ్ కాకుండా ఉండిపోయాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అటువంటి ఆస్తులను తిరిగి యజమానులకు చేరవేయడమే ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన పత్రాలతో శిబిరంలో పాల్గొనాలని ఎల్‌డీఎం చంద్రశేఖర్ కోరారు.

# జర్నలిస్టులపై ఉన్న అక్రమ కేసులను తొలగించాలి

**తప్పుడు ఫిర్యాదు చేసిన ఆర్టీసీ అధికారులపై కేసులు నమోదు చేయాలి.**




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 20 ప్రజా జ్యోతి**
విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టు లపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించాలి. తప్పుడు కేసులను పెట్టిన ఆర్టీసీ డిపో మేనేజర్ పై కేసు నమోదు చేయాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పేట జర్నలిస్టులు. ధర్నా చౌక్ నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ గా వెళ్లి సీఐ మరియు ఎస్ ఐ లకు డిపో మేనేజర్ పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం ప్రెస్ క్లబ్ లో బీజేపీ నాయకులు నాగురావు నామాజి జర్నలిస్ట్ లకు మద్దతుగా మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశం లో మాట్లాడుతూ డిసెంబర్ 17, 2025న సాయంత్రం 6:00 గంటల ప్రాంతంలో నారాయణపేట బస్ స్టాండ్ దగ్గర విద్యార్థులు మరియు విద్యార్థి సంఘాలు నిర్వహించిన రోడ్డు దిగ్బంధన సంఘటనను కవర్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టులను కక్ష పూరితంగా కేసులో ఇరికించడం సమంజసం కాదని అన్నారు. అసిస్టెంట్ డిపో మేనేజర్ చంద్రునాయక్, డిపో మేనేజర్ లావణ్య మరియు మరికొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగా మరియు ప్రతీకారంగా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయించారు. ఈ సంఘటనకు ముందు కూడా జర్నలిస్టులు %=ిజ% డిపోలో జరుగుతున్న అవకతవకలను చట్టబద్ధంగా సమాచారాన్ని లిఖితపూర్వకంగా కూడా అభ్యర్థించగా సమాచారాన్ని అందించడానికి %=ిజ% అధికారులు నిరాకరించడమే కాకుండా, ఇటీవల వివిధ వార్తాపత్రికలలో ప్రచురితమైన వార్తా కథనాలను కూడా వారు సహించలేకపోయారు. ఈ విషయంపై గతంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు కూడా చేశారు. ఈ విషయంపై కలెక్టరేట్ నుండి %=ిజ ణవీ% ని వివరణ కోరినప్పుడు, %=ిజ% లోని అవకతవకలు బయటపడతాయేమోనని వారు భయపడ్డారు. జర్నలిస్టులపై ప్రతీకారం తీర్చుకునే ఉద్దేశ్యంతో, ఆర్టీసీ అధికారులు విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడం పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించడమే కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేయడమే అవుతుందన్నారు . ఇది అధికార దుర్వినియోగానికి స్పష్టమైన ఉదాహరణ. అందువల్ల, కవరేజ్ కోసం వెళ్ళిన జర్నలిస్టులపై తప్పుడు కేసులు నమోదు చేసినందుకు, వారి విధులకు ఆటంకం కలిగించినందుకు మరియు అధికార దుర్వినియోగానికి, బాధ్యతాయుతమైన పార్టీలు – %=ిజ% అసిస్టెంట్ డిపో మేనేజర్ చంద్రునాయక్, %=ిజ% డిపో మేనేజర్ టి. లావణ్య మరియు సంబంధిత ఇతరులు – జవాబుదారీగా ఉండాలీ అలాగే వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నేటి నుండి నగర్ కర్నూల్‌లో ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**నగర్ కర్నూల్ : డిసెంబర్ 20 ప్రజా జ్యోతి**
నేటి నుండి (ఆదివారం) నగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం కానుంది. ఉదయం 09.00 గంటలకు ప్రారంభమయ్యే టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్‌వస్తున్నట్లు నిర్వాహకులు శనివారం ప్రకటనలోతెలిపారు. ఈ టోర్నమెంట్ లో వివిధ రాష్ట్రాల నుండి జట్లు పాల్గొనే అవకాశం ఉండడంతోనాగర్ కర్నూల్ పట్టణానికి ప్రత్యేక గుర్తింపురానుంది.

# నిజమైన మానవతా సేవకు ప్రతిరూపం

**– దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, ట్రైసైకిళ్ల పంపిణీ**

మహబూబ్‌నగర్ డిసెంబర్ 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ నగరంలోని మెట్టుగడ్డ ప్రాంతంలో ఉన్న లిటిల్ స్కాలర్స్ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు మరియు ట్రైసైకిళ్లను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, శారీరక వైకల్యాలతో బాధపడుతున్న వారి జీవితాల్లో మార్పు తీసుకొచ్చే ఇటువంటి కార్యక్రమాలు నిజమైన మానవతా సేవకు ప్రతిరూపమని అన్నారు. విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ స్వదేశం పట్ల మమకారం, సేవాభావంతో తెలంగాణ అమెరికా తెలుగు సంఘం సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. దివ్యాంగులు స్వయంగా తమ దైనందిన అవసరాలు తీర్చుకుంటూ ఆత్మగౌరవంతో జీవించేందుకు కృత్రిమ అవయవాలు, ట్రైసైకిళ్ళు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఇలాంటి సహాయక పరికరాలు వారి కదలికలకే కాకుండా మనోధైర్యాన్ని పెంచి, సమాజంలో సమాన అవకాశాలతో ముందుకు సాగేందుకు దోహదపడతాయని అన్నారు.
ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, సేవా సంఘాలు ఈ విధంగా ముందుకు రావడం వల్ల సమాజంలో సానుకూల మార్పు వేగంగా సాధ్యమవుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో నిర్వహించి మరెందరికో ఉపయోగపడాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, తెలంగాణ అమెరికా తెలుగు సంఘం అధ్యక్షులు నవీన్ రెడ్డి, డాక్టర్ విజయ్ పాల్ రెడ్డి, టిటిఎ ప్రతినిధులు ప్రమోద్ కుమార్, సంపత్, రంగారావు, సాంబశివరావు, నాయకులు తిరుమల వెంకటేష్, తిరుపతి, వర్ధ రవి, ఖాజా పాషా, ప్రశాంత్, రవికిరణ్ పులిజాల, యేసు, నాచా శ్రీనివాస్, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

